Andhra prabha Dr 18/09/23

# మెట్రోరైల్ ఆధ్వర్యంలో జాతీయ సమైక్యతా దినోత్సవం

హైదరాబాద్, సెప్టెంబర్ 17 (ప్రభ న్యూస్) : హైదరాబాద్ మెట్రో రైలు ఆధ్వర్యంలో తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవం హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ ఆధ్వర్యంలో తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని మెట్రో రైల్ భవన్‌నందు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎంఆర్ఎల్, హెచ్ఏఎంఎల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్వీఎస్.రెడ్డి జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు సమైక్యతా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భారత దేశ చరిత్రలో హైదరాబాద్ ప్రాముఖ్యతను, తెలంగాణ పోరాట నేపథ్యాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఆర్ఎల్, హెచ్ఏఎంఎల్ సీనియర్ అధికారులు డీవీఎస్.రాజు, ఎస్.కే.దాస్, బీఎన్.రాజేశ్వర్, ఏ.బాలకృష్ణ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.



జాతీయ జెండావిష్కరలో ఎన్వీఎస్.రెడ్డి